నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 10 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ఇంటిని సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు





నవతెలంగాణ-నిజాంపేట

పిడిఎఫ్ బియ్యం ఉన్నాయనే సమాచారంతో స్టేట్ విజిలెన్స్ సివిల్ సప్లై అధికారులు సోమవారం నందిగామ గ్రామంలోని ఓ ఇంటిని సీజ్ చేశారు. సివిల్ సప్లై విజిలెన్స్ ఓ ఎస్ డిఎస్పి ద్రోణాచార్యులు మాట్లాడుతూ విశ్వాసనీయ సమాచారం మేరకు మండల పరిధిలోని నందిగామ గ్రామంలోని గ్రామానికి చెందిన వ్యక్తి ఇంటికి తాళం వేసి సీజ్ వేయడం జరిగిందన్నారు. యజమాని వేరే గ్రామానికి వెళ్ళినందున అందుబాటులో లేనందున సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇంటి యజమాని వచ్చిన తర్వాత విచారణ చేపట్టి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై విజిలెన్స్ తహశీల్దార్ ప్రభాకర్, ఎస్ఐ సాంబశివరావు, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇమాద్, కానిస్టేబుల్ నాగరాజు, సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం



నవతెలంగాణ-న్యాల్‌కల్

కాంగ్రెస్ పార్టీతో పేదల సంక్షేమం సాధ్యమని జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ జి.తిరుపతిరెడ్డి అన్నారు. జహీరాబాద్ పస్తాపూర్‌లోని ఎస్వీ ఫంక్షన్‌హాల్‌లో న్యాల్‌కల్ మండలానికి చెందిన 117 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జహీరాబా ద్ ఎంపీ సురేష్ షెట్కార్, ముఖ్య నేతలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రాజిరెడ్డి, కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రేజింతల్ శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మహమూద్ అలి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక వేలంలో అధికారుల మాయాజాలం

- నాయకుల డంపులు సీజ్ చేసిన వేలం పెట్టని అధికారులు
- నాయకులకు ఒక న్యాయం ప్రజలకు మరో న్యాయం అంటూ మండిపడుతున్న గ్రామ ప్రజలు

నవతెలంగాణ-చిలిపిచేడ్

అధికారం చేతిలో ఉంటే చాలు....ఏదైనా తమ ఆధీనంలోనే ఉంటుందని చిలిపిచేడు మండల రెవెన్యూ అధికారులు నిరూపించారు. ఈ నెల 7వ తేదీన మండలంలోని బండపోతుగల్ గ్రామంలో జరిగిన ఇసుక వేలంలో రెవెన్యూ అధికారులు మాయాజాలాన్ని ప్రదర్శించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బండపోతుగల్ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలించిన ఇసుకను సుమారు 13 చోట్ల సీజ్ చేసిన విషయం విధితమే. ఇంటి నిర్మాణాలకోసం పోయించుకున్న ఇసుక కుప్పలను వదిలేయమని బాధితులు కోరగా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎవరిని వదిలేది లేదని తహశీల్దార్ ముసాదిక్ అన్నారు. కాగా



రెవెన్యూ అధికారులు కేవలం 6 చోట్ల ఉన్న ఇసుకను మాత్రమే వేలం వేశారు. అది కూడా ఇంటి నిర్మాణం కోసం తెచ్చుకున్న కుప్పలను వేలం వేశారు. గ్రామంలో మరో 7 చోట్ల ఉన్న నాయకుల ఇసుకను కాంట్రాక్టర్ల కుప్పలను ముగ్గు వేసినప్పటికీ వేలం చేయలేదు. వేలంలోకి అధికారులు తీసుకురాకపోవడం గమనార్హం.ముఖ్యంగా మాజీ ఉపసర్పంచ్ మాణిక్యం ప్రభుత్వ పాఠశాలలో అక్రమంగా తరలించిన ఇసుకను సీజు చేసినా దానిని వేలం వేయకపోవడం పట్ల సామాన్య ప్రజలలో కూడా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కలెక్టర్ ఆదేశాల ప్రకారం సీజ్ చేసిన మొత్తం ఇసుకను వేలం వేయకపోవడం అనుమానాలకు దారితీస్తుంది. అదే కాకుండా ఇసుక వేలంలో ఒక కుప్ప వేలం నడుస్తుండగా సత్యం అనే వ్యక్తి రూ.53,000లు పాడగా వెంకటేశం అనే వ్యక్తి 54,000లు పాడాడు అయినప్పటికీ ఆర్ఐ సునీల్ సింగ్ రూ.53,000లు పాడిన సత్యంకు సొంతమైనట్టు రికార్డులలో పేర్కొనడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు మండిపడుతున్నారు. వేలం వేయని ఇసుక విషయమై తహశీల్దార్ ముసాదిక్‌ను వివరణ కోరగా ఇంటి నిర్మాణం కోసం తెచ్చుకున్న ఇసుకను వేలం వేయలేదని తెలిపారు పాఠశాలలో డంపు చేసిన ఇసుక కుప్ప రెవెన్యూ ఆధీనంలో ఉందన్నారు పాఠశాలలో అక్రమార్కులు ఇసుకను నిలువ చేస్తున్నారని, ఆ ఇసుకను కూడా వేలంలోకి వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

దంపతులను ఢీ కొట్టిన వాహనం





అక్కడికక్కడే భార్య మృతి, భర్తకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నార్సింగి

వ్యవసాయ పనుల కోసం నడుచుకుంటూ వెళుతున్న దంపతులను వేగంగా వచ్చిన కారు ఢీ కొట్టడంతో భార్య అక్కడికక్కడే మృతి చెందగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని జాతీయ రహదారి 44పై సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన వట్టెపు లక్ష్మి (40) తన భర్త నాగరాజుతో కలసి వ్యవసాయ పొలానికి నడుచుకుంటూ వెళుతుండగా, హైదరాబాదు వైపు నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న కారును డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ దంపతులను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వట్టెపు లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా ఆమె భర్త నాగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన నాగరాజును రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం లక్ష్మి మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ తెలిపారు.

ఫించన్‌పై వృద్ధురాలు నిలదీత



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వం అందజేస్తామన్న రూ.4వేల ఫించన్ ఎప్పుడిస్తారని సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు మండల కాంగ్రెస్ నాయకులను నిలదీసింది. దీంతో వృద్ధురాలు నాయకుల మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రజల నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించిందని హామీలు అమలు చేయడానికి సమాయత్తమవుతుందని నాయకులు వృద్ధురాలికి సర్దిచెప్పారు.

కొత్తగా సభ్యత్వం చేసుకున్న వారికి లేబర్ కార్డులు ఇవ్వాలి



నవతెలంగాణ-టేక్మాల్

కొత్తగా సభ్యత్వం చేసుకున్న వారికి లేబర్ కార్డులు ఇవ్వాలని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండి లక్ష్మణ్, ఆకుల బిక్షపతిలు డిమాండ్ చేశారు. జిల్లా లేబర్ కార్యాలయం ముందు కార్మికులు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో లేబర్ కార్డులు చేయించుకోవడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాలులోపు రెన్యువల్ చేయించుకోలనందున లేబర్ కార్డ్స్ రద్దుఅయ్యాయన్నారు. కావున కొత్తవారికి, రినివల్ చేసుకొని వారికి కొత్త కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ్యత్వం కట్టకపోతే వాళ్లకు వచ్చే ఇన్సూరెన్స్‌గాని లోన్లు గాని వారు వినియోగించుకోలేరన్నారు. కావున లేబర్ పని చేసే ప్రతి ఒక్కరు కూడా లేబర్ కార్డ్స్ చేయించుకోవాలన్నారు.

జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సోనియాగాంధీ జన్మ దినం సందర్భంగా సంగారెడ్డి ఐబీలో కేక్ కట్ చేసిన టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. పోతరాజులతో కలిసి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో శాసన సభ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీల మాటలు విశ్వసించి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారన్నారు. .రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం అయ్యిందన్నారు. హామీల విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలెవరూ ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ తోపాజి అనంత కిషన్, సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొంగుల రవి, జార్జ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, గంగేరి శ్రీహరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె నోటీసు



నవతెలంగాణ-జిన్నారం

రాష్ట్ర సమగ్ర శిక్ష సంఘం పిలుపుమేరకు జిన్నారం మండలం ఎస్ఎస్ఏ ఉద్యోగులు మంగళవారం నుంచి విధులను బహిష్కరిస్తూ, నిరవధిక సమ్మెకు దిగనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు జిన్నారం మండల ఎంఈఓ కుమారస్వామికి జిన్నారం మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ ఆధ్వర్యంలో సమ్మెనోటీస్‌ను సోమవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే సౌకర్యాలు కల్పించి వారి కుటుంబాలకు ఉద్యోగ భద్రతతో భరోసానివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ శైలజ సీఆర్పీలు శ్రీనివాస్, వేణు, రజిత, భాస్కర్, మెసెంజర్ కృష్ణలు పాల్గొన్నారు.

బస్సు ప్రమాదంలో మహిళకు గాయాలు

నవతెలంగాణ-జోగిపేట : జోగిపేట బస్టాండులో ఓ మహిళ ఎడమ కాలు మీద నుంచి బస్సు వెళ్లడంతో కాలుకు గాయాలైన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. ఇందుకు సంబంధించి జోగిపేట ఎస్సై పాండు కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అందోల్ మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన ఎరుకలి పెంటమ్మ సోమవారం సాయంత్రం జోగిపేట బస్టాండ్ నుంచి చిలిపిచెడ్ వెళ్దామని, నర్సాపూర్ బస్ డిపోకు చెందిన బస్సు ఎక్కేందుకు వెళ్ళింది. బస్సు బస్టాండ్‌లోకి రాగానే బాధితురాలు ఎక్కడానికి ప్రయత్నిస్తుండగా ఆ బస్సు డ్రైవరు రవీందర్ బస్సును నడుపుతున్న క్రమంలో ఆమె బస్సు నుండి క్రిందపడి ఆమె ఎడమ కాలుపై నుంచి బస్సు టైరు వెళ్లింది. దీంతో ఆమెకు గాయాలు అయ్యాయి. బాధితురాలి బావ ఎరుకలి బీరప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

సేవాలాల్ జయంతిని అధికారికంగా ప్రకటించాలి

నవతెలంగాణ-టేక్మాల్ : సేవాలాల్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15ను అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని బంజారా సేవాలాల్ సంగ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహన్ డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ చౌహన్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి రోజు సెలవుదినంగా ప్రకటించాలని పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించి 77 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు బంజారాల బంజారాల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా పప్రకటించలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఫిబ్రవరి 15న సెలవుదినం గా ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ ఉమ్మడి మెదక్ జిల్లా సమాచార కార్యదర్శి రాజు నాయక్, రవీందర్ నాయక్, మోహన్ నాయక్, లక్ష్మణ్ చౌహన్, రెడ్యా నాయక్ మోహన్, జైపాల్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ అమలులో కాంగ్రెస్ విఫలం

నవతెలంగాణ-ములుగు: బూత్ అధ్యక్షుల సమావేశం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు మన్నే శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు గంగిడి మోహన్ రెడి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని, హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. మండల అధ్యక్షులు మన్నే శ్రీనివాస్ ముదిరాజ్ బూత్ అధ్యక్షులకు మార్గనిర్దేశం చేశారు. జిల్లా కార్యదర్శి, మండల సహయోగి శశిధర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన 28 బూత్ అధ్యక్షులకు నియామక పత్రాలను జారీ చేశారు. జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కట్టా భాగ్యలక్ష్మి పార్టీలో మహిళలకున్న అవకాశాలను గురించి తెలియజేశారు. గజ్వేల్ నియోజకవర్గ కన్వీనర్ సాయిబాబా, మండల ఉపాధ్యక్షులు దుర్గం మహేష్ గౌడ్, కొండు నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శులు బద్రి భాస్కర్ యాదవ్, నక్క హరికృష్ణ, కో కన్వీనర్ సత్యనారాయణలు పాల్గొన్నారు.

బాలల హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

బాలల హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలశ్రీతీ జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమ వారం 'భేటీ బచావో భేటీ పడావో' గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీసీఈఓ మాట్లాడుతూ..బాలల హక్కుల చట్టాలను అమలు చేయడం అత్యంత ప్రాముఖ్యమని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ, బాల్యవివాహాల నిరోధం, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలపై సమాజాన్ని ఇంకా చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందనాన్నరు. బాల బాలికల సమాన హక్కులపై అవగాహన కార్యక్రమాల ద్వారా బాలల భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్లను విస్తృతగా ప్రచారం కల్పించాలన్నారు. ప్రజలు సమస్యలకు ఎదురైనప్పుడు, అందుకు సంబంధిత సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ ఆర్.స్వప్న, జిల్లా మహిళ సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సూర్యకాంత్, నరసింహ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్

జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం)రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ చౌరస్తాలో సోమవారం 'ఇంటింటికి సీపీఐ(ఎం)' కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాకు నిధులు కేటాయించాలన్నారు. సింగూర్ పైన ఉన్న సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్ట్‌లకు నిధులు కేటాయించాలని అన్నారు.సింగూర్ నీళ్లు పూర్తిగా కేటాయించటం ద్వారా జిల్లా సస్యాశ్యామల అవుతుంద న్నారు. జిల్లాలోని పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పిం చాలన్నారు. నిత్యం ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్న పార్టీకి



మద్దతుగా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. అలాగే విరివిగా విరాళాలు సేకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు ఎం.నర్సిములు, అశోక్, బాబురావ్, మహేష్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు రూ.18వేల వేతనమివ్వాలి

నవతెలంగాణ-సిర్గాపూర్

అంగన్వాడీ టీచర్లకు రూ.18వేల వేతనమివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు అన్నారు. ఈ మేరకు సిర్గాపూర్, కల్హేర్ మండలాల్లో సోమవారం సమవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న కూరగాయలు, గ్యాస్, అంగన్వాడి సెంటర్ కిరాయిలు చెల్లించాల న్నారు. అలాగే పెండింగ్ జీతాలు చెల్లించాలన్నారు. అంగన్వాడీల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం.. రూ.18 వేల వేతనం అనేక హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల సమస్యలను గాలికొదిలేసిందని మండిపడ్డారు. హామీ ప్రకారం జీతాలు పెంచకుంటే గ్రామపంచాయతీ



ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి రమేష్, అంగన్వాడి యూనియన్ సిర్గాపూర్ కల్హేర్ అధ్యక్షురాళ్లు మస్రత్ నిర్మల, పార్వతి, కంసమ్మ సంగీత, లక్ష్మి పుష్పలత, సావిత్రి తదితరులున్నారు.

అదనపు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలి

- పంచాయితీ కార్యదర్శుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- వేతనంతో కూడిన సెలవులను మంజూరు చేయాలి


నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇతర శాఖలకు సంబంధించిన పనులు, సర్వేలు వంటి అదనపు విధుల నుంచి పంచాయతీ కార్యదర్శులకు మినహాయింపు ఇవ్వాలని మండల పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంచాయతీ కార్యదర్శులకు అదనపు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలంటు సోమవారం మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో యాదగిరి, ఎంపీఓ హరి శంకర్‌గౌడ్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఏ కార్యక్రమం చేపట్టినా అందులో పంచాయతీ కార్యదర్శులమే ముందుంటామన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినాక తాము ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ నాటి నుంచి ఆన్లైన్ చేయించడం, వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం, మిషన్ భగీరథ ఇంటింటి నల్ల సర్వే, ఎల్ఆర్ఎస్ సర్వే, ఇటీవలే నిర్వహించిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేలో కీలకమైన పాత్ర నిర్వహించి ఎన్యూమరేషన్ విధులు, డేటా ఎంట్రీ



విధులు విజయవంతంగా నిర్వహించామన్నారు. గత పది నెలలుగా గ్రామాలలో పాలకవర్గాలు లేకపోయినా నిధులు లేకపోయినా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆర్థిక భారానికి లోనై కూడా ప్రభుత్వ ఆదేశాల అనుసరిస్తూ ప్రజల అవసరాలు తీరుస్తూ ప్రభుత్వానికి విధేయులుగా ఉన్నామన్నారు. ప్రభుత్వం నిర్దేశించుకున్న ప్రకారం ప్రతి పేదవాడికి సొంతింటి కల సహకారం చేయడానికి తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వే చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తూనే తమకు ఐదేళ్లుగా పరిష్కారం కానీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇతర శాఖల పనులు సర్వేలు మరే ఇతర పనులకైనా ఆదివారాలు, పండుగలు, సెలవు దినాలలో మినహాయింపు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు సుభాష్,రాజ్ కుమార్, ప్రవీణ్, కవిత, పద్మ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్‌వి జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ పార్టీ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ఎస్‌వి జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ పార్టీ స్థానిక జిఆర్‌కె గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. కుమారి సహస్ర అద్భుత నృత్య ప్రదర్శనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ ఏ.సంజీవరావు, యువజన సంఘాల అధ్యక్షులు కూన వేణు గోపాల కృష్ణ, హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఏ.సంజీవరావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి కేవలం చదువుతూనే ముడిపడి లేదని క్రమశిక్షణ సమాజం పట్ల గౌరవం తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల భక్తి వారిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని తెలియజేశారు. యువజన సంఘాల అధ్యక్షులు కూనవేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని తెలియజేశారు. కాలేజ్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని జయించే శక్తివంతమైన ఆయుధం చదువు ఒకటేనని, కృషి పట్టుదల ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఎంతటి గొప్ప విజయాన్ని అయినా సాధించవచ్చునని తెలియజేశారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థులకు ప్రిన్సిపాల్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థుల వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి అభినందనలు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలి

- సీపీఎస్ విధానం రద్దు చేయాలి
- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా 6వ మహాసభల్లో భాగంగా రెండో రోజైన సోమవారం స్థానిక సాయిబాబా ఫంక్షన్ హాల్లో ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ 40 శాతం ప్రకటించి అమలు చేయాలన్నారు. ఇంకా బకాయి పడిన 4 డీఏలు ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న వివిధ రకాల బిల్లులను వెంట వెంటనే విడుదల చేయాలన్నారు. అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్‌లకి జేఎల్‌గా ప్రమోషన్స్ ఇవ్వాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ, డిప్యూటీ ఈవో పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, కేజీబీవీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తూ ఈ పీఆర్సీలో మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, మోడల్ స్కూల్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వంలోకి తీసుకోవాలన్నారు. 010 హెడ్ కింద వేతనాలు చెల్లించాలని, అన్ని మేనేజ్మెంట్లలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆ శాస్త్రీయంగా ఉన్న టైం టేబుల్ ను మార్చాలని, కామన్ డైరెక్టరేట్ క్రిందికి అన్ని మేనేజ్మెంట్ స్కూళ్లను తీసుకురావాలన్నారు. మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు కేజీబీవీ స్కూల్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగులందరికీ హెల్త్‌కార్డు జారీ చేసి ఉచిత వైద్యం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు సీపీఎస్ విధానం రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులందరికీ పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి, జిల్లా అధ్యక్షులు కె . అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి .సాయిలు, ఉపాధ్యక్షులు జె .కాశీనాథ్, ఎం. సువర్ణ, కోశాధికారి పి .శ్రీనివాసరావు, కార్యదర్శులు యం. శామయ్య, ఎం. అమరేశ్వరి, అరుణశ్రీ, ఎశప్ప, బి .సాయి తేజ, ఏ.జగన్ మోహన్, వి. అనురాధ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధి వినాయక ఆలయాన్ని సందర్శించిన ఎంపీ





నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ సిద్ధి వినాయక ఆలయాన్ని జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ కుటుంబ సమేతగా సోమవారం సందర్శించారు. ముందుగా అర్చకులు పూర్ణ కుంభంతో ఘన ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సమేతంగా వేదమంత్రాలతో స్వామి వారికి హారతి సమర్పించి దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో శాలువా, పూలమాలతో ఎంపీని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభు త్వం ఎనలేని కృషి చేస్తున్నదన్నారు. కాగా సిద్ధి వినాయక ఆలయం నుంచి రేజింతల్ వెళ్లే బీటి రోడ్డు బాగు చేయాలని రేజింతల్ గ్రామస్తులు ఎంపీకి విన్నవించారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నేతలు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ చంద్రప్ప, సామేల్, బలరాం రెడ్డి, వెంకట్ రెడ్డి, రేజింతల్ శ్రీనివాస్ రెడ్డి, అశ్విన్ పాటిల్, గౌసోద్దీన్, జీవన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కార్యకర్తలు తదితరులున్నారు.

ఐకేపీ వీవోలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఐకేపీ వీవోఎలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షులు ఏం.నగేష్ డిమాండ్ చేశారు. నారాయణ ఖేడ్ డివిజన్ సమావేశాన్ని స్థానిక ఐబిలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వీవోఏలు గత 22 ఏండ్ల నుంచి నిరుపేదల అభివృద్ధి కోసం కష్టపడుతున్నారన్నారు. అయినా వారికి కనీస వేతనం, చట్టపరమైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పోరాటాలు, సమ్మె సందర్భంగా ప్రభుత్వాలు వేతనం పెంచుతామని, సౌకర్యాలు కల్పిస్తామని చెప్పినా ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫిక్స్‌డ్ వేతనం రూ.18000, ఇతర సౌకర్యాలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి దాదాపు ఏడాది అవుతున్నా నేటికీ పరిష్కారం చేయలేదన్నారు. వెంటనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఫిక్స్‌డ్ వేత్తనం రూ.18000 నిర్ణయించి.. నేరుగా సెర్ఫ్ కార్యాలయం నుంచి ఐకెపి వివోలకు వేతనాలు ఇవ్వాలన్నారు. ఇన్సూరెన్స్ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే కాలంలో పోరాటాలకు ఐకెపి వీవోఏలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రమేష్, వీవోఏ నాయకులు మల్లయ్య, నాగరాజు, యేసు, సావిత్రి, రాములు, విజయ్, రమేష్, వీవోఏలు పాల్గొన్నారు.




ఆత్మీయంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు

నవతెలంగాణ-పటాన్‌చెరు

వారంతా 55 ఏండ్ల తర్వాత కలుసుకున్నారు, అలనాటి చిలిపి చేష్టలు, తీపి గుర్తులను నెమరు వేసుకుంటూ సరదా సరదాగా గడిపారు. పటాన్‌చెరు పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ (1971-1972) ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ భవన్‌లో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ సపన్నదేవ్ ఆధ్వర్యంలో పూర్వ స్నేహితులంతా ఆత్మీయంగా కలుసుకున్నారు. ఇన్ని రోజుల తర్వాత కలిసిన వారి కళ్ళు చెమ్మ గిల్లిన కళ్లతో ఆత్మీయంగా పలకరించుకున్నాయి. ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ ఆనందంలో ఉబ్బితబ్బిబు లయ్యారు. 1971-1972లో 10వ తరగతి చదివిన అనంతరం వారంతా వేరే వేరే చోట ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా, వ్యాపారస్తులుగా సెటిల్ అయ్యారు. ఇన్ని సంవత్సరాలలో వారి అనుభవా లను , జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత వారు అందరూ కలవడంలో మాజీ కార్పొరేటర్ సపన్నదేవ్ కృషి ఉందని, ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చిన్ననాటి స్నేహితులను ఒక్క దగ్గరికి చేర్చిన సపన్నదేవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చాలామంది వ్యాపారంలోను, ఉద్యోగాలలోను స్థిరపడడం సంతోషంగా ఉన్నప్పటికి, తమతో చదువుకున్న వారిలో కొందరు చనిపోవడంతో బాధను వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అన్నారు. 1971-1972 పదో తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవ సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహించాలనుకుంటున్నామని మాజీ కార్పొరేటర్ సపన్నదేవ్ అన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన మిత్రులకు శాలువాతో సన్మానించి జ్ఞాపకాన్ని బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో మాణిక్ ప్రభు, బసవేశ్వర్, గోపాల్ రెడ్డి, విశ్వనాథం, ఎంజాల ముత్యం, తదితర స్నేహితులు పాల్గొన్నారు.





తాండాలో పశు వైద్య శిబిరం



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని తమిళిబాయ్‌తాండాలో పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు, సాధారణ చికిత్సలు, చూడు పరీక్షలు చేసి.. దూడలకు నట్టల నివారణ మందులు తాగించామన్నారు. న్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రామ్‌రెడ్డి వీఎల్వో మాట్లాడుతూ.. దూడలకు నెలకొకసారి ఆరు మాసాలు క్రమం తప్పకుండా నట్టల మందు తాగించుకోవాలన్నారు. గోపాల మిత్రుల సేవలు వినియోగించుకోవాలన్నారు. పశువు ఎదకు వచ్చినప్పుడు సకాలంలో గోపాలమిత్రతో కృత్రిమ గర్భధారణ చేసుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ సి.అర్జునయ్య, సిబ్బంది ఎం.మహేశ్వర్ గౌడ్, రాములు ఓ ఎస్,పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 74 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రెయినీ కలెక్టర్ మనోజ్, డీఆర్ఓ పద్మజ రాణి, ఆర్డీఓ రవీంధర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు అందజేశారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పేట మున్సిపల్ ఆవరణలో ప్రజాపాలన ముగింపు వేడుకలు

నవతెలంగాణ-సదాశివపేట

విజయోత్సవ వేడుకలో ఆఖరి రోజు సందర్భంగా పురపాలక సంఘ ఆవరణలో మునిసిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ చేతుల మీదుగా పట్టణంలోని నాలుగు ఎస్ హెచ్ జి గ్రూపులకు రూ.70 లక్షల చెక్కు పంపిణీ, అదేవిధంగా పట్టణంలోని 10 మంది వీధి విక్రయదారులకు ఐదు లక్షల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్‌హెచ్ గ్రూపు వాళ్ళు తినుబండారాలు స్టాల్స్ ఏర్పాటు చేశారు. సివర్ అండ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లకు పురపాలక సంఘం నుండి మూడు పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్ కిట్లను అందజేశారు. పారిశుద్ధ్య విభాగంలో పనిచేసిన కార్మికులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఉమా,టీపీవో భాస్కర్, మున్సిపల్ మేనేజర్ ఉమేందర్, ఏఈ రాజేష్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మనూర్

మండలంలోని రాణపూర్ గ్రామానికి చెందిన డి.లక్ష్మారెడ్డికి సీఎం సహాయ నిధి కింద రూ.16వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్, యువనేత సాగర్ శెట్కార్‌లు సోమవారం రోజున బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, నాయకులు రాజు, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-సదాశివపేట

పరిసరాలను పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలని సదాశివపేట 23వ వార్డ్ కౌన్సిలర్ ఇంద్రమోహన్ గౌడ్ అన్నారు. వార్డులోని ప్రజలకు తడి, పొడి చెత్త బుట్టలను సోమవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందజేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్ గౌడ్, ఎండి హబీబ్, వార్డ్ ఇన్చార్జ్ బసవరాజ్ ,గ్రూప్ లీడర్ లక్ష్మి, ఆర్‌పి వాణి వార్డు సభ్యులు పాల్గొన్నారు.



వట్పల్లిలో జవహర్‌లాల్ నెహ్రూ నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-వట్‌పల్లి

సంగారెడ్డి జిల్లాకు మంజూరైన జవహర్‌లాల్ నెహ్రూ నవోదయ పాఠశాలను వట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని సంగారెడ్డి జిల్లా వికలాంగుల ఉపాధ్యక్షుడు సుభాష్.. మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తాసిల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ షాంబీ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఉన్నతమైన విద్యాలయం లేకపోవడంతో టెన్త్‌క్లాస్ పూర్తికాగానే ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ వంటి ఉన్నత చదువులు చదివేందుకు ఈ ప్రాంత విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. కొందరు మధ్యలోనే చదువులకు స్వస్తి పలుకుతున్నా రన్నారు. కాబట్టి మంత్రి చొరవ చూపి మండల కేంద్రంలోజవహర్‌లాల్ నెహ్రూ నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. రాయికోడు, రేగోడు, అల్లాదుర్గం, టేక్మాల్, నారాయణఖేడ్, అందోల్, పుల్కల్ మండలాలకు చెందిన ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దన్‌సింగ్, కలిల్, నర్సింలు, హాబేద్ తదితరులున్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్టు.. స్టేషన్‌కు తరలింపు



నవతెలంగాణ-జిన్నారం

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్తున్న మండల మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అడ్డుకొని స్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, నాయకులు శెట్టి శివరాజ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



స్పృహ తప్పిన వృద్ధురాలు

నవతెలంగాణ-కోహిర్

మండలంలోని దిగ్వాల్ గ్రామ శివారులో ఓ వృద్ధురాలు స్పృహ తప్పి పడిపోయింది. గమనించిన పిరామిల్ ఫౌండేషన్ అశ్వినీ గాంధీ ఫెలో, నైన స్వప్న సాయంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వైద్య పరీక్షల నిమిత్తం దిగ్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఆశమ్మగా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు









నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ యన్. గిరిధర్ రెడ్డిలు హాజరై కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. స్వరాష్ట్ర సాధనకు ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడాన్ని చూసి చలించిపోయిన సోనియాగాంధీ.. పార్లమెంట్ గేట్లను బంద్ చేయించి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని గుర్తు చేశారు. అందుకోసమే సోనియాగాంధీని తెలంగాణ తల్లిగా భావిస్తున్నావ ఎన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మెన్ మహంకాళి సుభాష్ గుప్తా, నరసింహారెడ్డి, రాములు యాదవ్, శుక్ల వర్ధన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 78వ జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని చిట్కుల్లో గల ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఒడిదు డుకులు ఎదురైనా, ఎన్ని రాజకీయ ప్రకంపనలు వచ్చినా అన్నింటినీ తట్టుకుని తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యమకారుల దశాబ్దాల ఆకాంక్షలను నెరవేర్చిన దేవత సోనియాగాంధీ అని కొనియాడారు. ఆమె త్యాగాలను గుర్తించి, తెలంగాణ ప్రజలు స్వరాష్ట్రాన్ని ఇచ్చారన్న గౌరవంతో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అధికారం కట్టబెట్టారన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఇందిరమ్మను గుర్తుచేసేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీ ప్రధాన కార్యదర్శి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ప్రణాళిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగేష్ షెట్కార్ ఆధ్వర్యంలో వేర్వేరుగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జిల్లా ప్రణాళిక సభ్యులు నాగేష్ షెట్కార్‌లో మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అని అన్నారు.. ఈ కార్యక్రమంలో భోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్, నారాయణఖేడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోహెర్, మాజిద్, హన్మండ్లు, రాజేష్, రామకృష్ణ, వివేకానంద, సద్దాం కౌన్సిలర్లు, పండరి రెడ్డి, ముంతాజ్ సెట్, నాగేష్, పండరినాథ్ పాటిల్,మాణిక్యం, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు..

నాగల్‌గిద్ద మండల పరిధిలోని ఖరస్‌గుత్తి గ్రామంలో గల ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రం (ఆసుపత్రి)లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశాలతో ఆసుపత్రిలోని రోగులకు నాగల్‌గిద్ద మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పాటిల్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండెరావు పాటిల్, అనిల్ పాటిల్, మాజీ సర్పంచ్లు, శ్రీకాంత్, ఉమ్మడి మనూర్ పీసీసీఎస్ చైర్మెన్, అంబ్రేష్, బస్వరాజు, బి. హనుమంతు, రోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

చౌటకూర్ : సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నత్తి దశరథ ఆధ్వర్యంలో కేక్ కోసి ఒకరినొకరు కేక్ తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దినం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమిచ్చిన సోనియమ్మ జన్మదినం, తెలంగాణ ఇచ్చిన మన తెలంగాణ తల్లి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామస్వామి, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు మనోజ్, గ్రామ ప్రధాన కార్యదర్శి ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలోని పీహెచ్‌సీ హాస్పిటల్‌లో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక, లౌకిక, సామ్యవాద పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి సోనియాగాంధీ 20 ఏళ్ళఅధ్యక్షత వహించడం గర్వకారణమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నర్సింలు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్,మండలకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకు న్నారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. విద్యార్థుల బలిదానాలను చూసి చలించిపోయి ఒక కన్నతల్లి ఆవేదనను గమనించిన సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణను సాకారం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి లక్ష్మారెడ్డి, లక్ష్మీనారాయణ, ఇప్ప రాంరెడ్డి, తుడుము శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, మహేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

జహీరాబాద్ సరిహద్దు వరకు 'సిక్స్ వే రోడ్డు'

ఎంపీ సురేష్ షెట్కర్

నవతెలంగాణ-జహీరాబాద్



రాష్ట్ర సరిహద్దు వరకు సిక్స్ వే రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ అన్నారు. జహీరాబాద్ పట్టణం లోని పస్తాపూర్‌లో గల ఎస్వీ కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్ర మానికి సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేసిన అప్పులకు వడ్డీ కట్టేందుకు నేటి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు పడుతున్నదన్నారు. బీఆర్ఎస్ అనాలోచిత పాలన కారణంగా రాష్ట్రం దివాలా తీసిందన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేస్తున్నదన్నారు. షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి ద్వారా జహీరాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే మూడు దఫాలుగా రూ.30 కోట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. త్వరలోనే రైతులకు రైతుబంధు కూడా పంపిణీ చేస్తామ న్నారు. జహీరాబాద్‌ను ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల కృషి చేసామన్నారు. అనంతరం జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏండ్ల తరబడి షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయకపోవడంతో పెళ్లిళ్లు చేసిన పేదకు టుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. దరఖా స్తు చేసుకున్న వెంటనే షాదీ ముబారక్ కల్యాణ లక్ష్మి చెక్కుల ను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన డబ్బులను మాత్రమే ఈ ప్రభుత్వం కూడా పంపిణీ చేస్తున్నదన్నారు. ఎన్నికల హామీ ప్రకారం డబ్బులను పెంచి ఇవ్వడంతో పాటు తులం బంగారాన్ని కూడా అందించాలన్నారు. రెవెన్యూ అధికారులు ఫోటో కాల్ నిబంధనలను పాటించడంలో ఎక్కడికక్కడ విఫలమవుతున్నారన్నారు. వారి పని విధానంలో మార్పు తీసుకురావాలని హెచ్చరించారు. కాగా జహీరాబాద్ నియోజకవర్గంలోని 1104 మంది లబ్ధిదారులకు రూ.11 కోట్ల ఐదు లక్షల పై చిలుకు రూపాయలను షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల రూపంలో పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఓ రామ్ రెడ్డి అధ్యక్షత వహించారు. జహీ రాబాద్, ఝరాసంఘం, కోహిర్, న్యాల్కల్, మండలాల తహ సీల్దారులు, నాయకులు భాస్కర్ రెడ్డి, సంజీవరెడ్డి, గుండప్ప తట్టు నారాయణ, నాగిరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి ,అశోక్, శుక్లవర్ధన్ రెడ్డి, షాకీర్, ఖాజామీయా తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ సాధించిన అభ్యర్థులకు ఘన సన్మానం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

డీఎస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించి ఉద్యోగం పొందిన పలువురిని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా డీఎస్సీ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులు నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన వారే ఉన్నార న్నారు. ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా గొప్పదన్నారు. గత ప్రభుత్వం పదేండ్ల నుంచి ఏ ఒక్కరి కూడా ఉద్యోగ అవకాశం కల్పించలేదన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నారాయణఖేడ్ గ్రంథాలయంలో అనేక మంది విద్యార్థులు చదివి ఉద్యోగం సాధించారన్నారు. అనంతరం గ్రంథాలయంలో చదివి జాబ్ పొందిన విద్యార్థులు గ్రంథాలయంలో ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం సీఎంఆర్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయులు, వివిధ మండలాలకుసంబంధించిన ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.30కోట్లతో 30 పడకల ఆసుపత్రి

నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-వట్‌పల్లి



మండల కేంద్రంలో గల పశువుల సంతలో కోటి 30 లక్షలతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టేందుకు మంత్రి దామోదర ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్ జోషి, అల్లాదుర్గం మండలాధ్యక్షులు శేషారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఆన్‌లైన్ టెండర్‌తో కృషి కన్స్‌ట్రక్షన్ కంపెనీ ద్వారా పనులను త్వరితగతిగా పూర్తి చేయించి ఒక ఏడాదిలోపే నిర్మాణ పనులను పూర్తి చేసి ఆస్పత్రి సేవలను ప్రారంభించే విధంగా కృషి చేస్తామని ఈఈ సంగారెడ్డి ఏఈ మిత్రిక్ చక్రవర్తి తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు వెంకట్‌ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ నాగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వెంకట్, మేడికుంద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాచు్రావ్, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, మొహిన్ హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పెద్దన్న, సురేష్, నరసింహగౌడ్, సుధాకర్,గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాత నరసింహారావు సహకారం అందించి సోమవారం పేట్లు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం గురునాథ్ ఆధ్వర్యంలో 115 మంది విద్యార్థులకు నరసింహారావు సహకారం తో ఉచితంగా మధ్యాహ్న భోజన ప్లేట్ల పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా నరసింహారావుకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మారుతీ రాథోడ్ మాట్లాడుతూ.. రేజింతల్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలను అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామన్నారు. గ్రామస్తులు, స్వచ్ఛంద సంఘాలు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో దాత నరసింహారావు, హెచ్ఎం గురునాథ్, రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు నల్లవల్లి శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బసయ్య స్వామి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి,సంగమేశ్వర్, జైసింగ్,సరిత పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వట్‌పల్లి



మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్దిదారులకు రూ.10లక్షల 90 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్ జోషి, ఏఎంసీ మార్కెట్ చైర్మెన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వివక్షత లేకుండా అన్ని వర్గాల వారికి సీఎం సహాయ నిధి అందిస్తున్నదన్నారు. అనంతరం సోనియాగాధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రజల చిరకాల వంచ సోనియా గాంధీతోనే సాధ్యమైందన్నారు. తెలంగాణ ఏర్పా టులో ప్రస్తుత మంత్రి దామోదర రాజనర్సింహ కృషి ఎంతో ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వెంకట్, ఏఎంసీ డైరెక్టర్ నాగయ్య, మేడికుంద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖచూర్‌రావు, గోపాల్‌రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, విశ్వాస్ నరసింహగౌడ్, సురేష్, శ్రీనివా సరెడ్డి ,పెద్దన్న, మహిసుద్దీన్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫసల్వాది గ్రామ దళిత భూములను తీసుకోవద్దు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వది గ్రామంలో 599 సర్వే నంబర్లలో దళితులకు సంబంధించిన భూములను ప్రభుత్వం తీసుకోవాడానికి ప్రయత్నించడాన్ని విరమించుకోవాలని కోరుతూ బాధితులతో కలిసి తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్‌లు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి సోమవారం వినిపత్రం అందజేశారు. దళితుల భూములు లాక్కోవద్దని విజ్ఞప్తి చేశారు.

పెండింగ్ బిల్లుల కోసం సర్పంచుల పోరుబాట




నవతెలంగాణ-జహీరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలైనా.. తమ పదవీ కాలం ముగిసి 9 నెలలు కావస్తున్నా పెండింగ్ బిల్లుల విడుదల చేయడం లేదని మాజీ స్వరంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లుల విడుదల కోసం ఇప్పటికే గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు. గత ఆగస్టులో అసెంబ్లీని ముట్టడించారు. అయినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో చలో హైదరాబాద్‌కు, సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చేందుకు పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జేఏసీ పిలుపుమేరకు తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న బీఆర్ఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ , శేఖాపూర్ తాజా మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, మల్చేల్మా తాండ సర్పంచ్ చందర్ చవాన్ , రాయిపల్లి డి తాజా మాజీ సర్పంచ్ విజయ్, బూరిదిపాడు తాజా మాజీ సర్పంచ్ అబ్రహంను ఇంటి దగ్గరే పోలీసులు అరెస్టు చేసి జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ.. గ్రామ ప్రథమ పౌరులుగా(సర్పంచులుగా) ఐదేండ్లు ప్రజలకు సేవ చేసి సొంత డబ్బులతో గ్రామాభివృద్ధి చేశారన్నారు. ఈ పనులకు సంబంధించిన డబ్బులను విడుదల చేయాలని అడిగితే.. చీటికిమాటికి ముందస్తు అరెస్టులు చేయడం సర్పంచులను అవమానించడమే అన్నారు. తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొండాపూర్ : అసెంబ్లీ ముట్టడికి కోసం మండలం నుంచి హైదరాబాద్ వెళ్లడానికి ప్రయత్నించిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్ నుంచి ఆ మాజీ సర్పంచులు మాట్లాడుతూ..బిల్లులు అందక, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల కోసం చేసిన అప్పులు తీర్చలేక కొందరు ఇప్పటికే ఆత్మహత్య చేసుకున్నారన్నారు. బిల్లుల రాక ఆర్థిక ఇబ్బం దులు పడుతున్నా.. ప్రస్తుత ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. పదవీకాలం ముగిసి నెలలు గడుస్తున్న పెండింగ్ బకాయిలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లు అందక ఆత్మహత్య చేసుకున్న, విధి నిర్వహణలో మృతి చెందిన సర్పంచుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

తెలంగాణ తల్లి అస్తిత్వాన్ని భంగపరిచారు



నవతెలంగాణ-గుమ్మడిదల

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి అస్తిత్వాన్ని భంగపరిచిందని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆరోపించారు. గుమ్మడిదల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురితో కలిసి తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి మాటాడుతూ.. తెలంగాణ తల్లికి నడుముకు వడ్డాణం, తలకు కిరీటం తొలగించడంలో ఆంతర్యం ఏమిటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

- తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కై దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను పకడ్బందీగా చేపట్టాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి సూచించారు. సోమవారం మనోహరాబాద్ మండలం, జీడిపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆర్డీవో జయ చంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల పూర్తి సమాచారాన్ని పొందుపరచాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ వినియోగంలో సాంకేతిక ఇబ్బందులు వున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో కచ్చితమైన సమాచారం పొందు పర్చాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు. ఎంపీఓ లక్ష్మీ నరసింహులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికే టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-పాపన్నపేట



విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరి పెంపొందించడానికే జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ బయో సైన్స్ ఫోరం మండల అధ్యక్షుడు బేజుగం వేణుగోపాల్ వెల్లడించారు. సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలలో వివిధ పాఠశాలలకు చెందిన 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరిని జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ పరీక్ష పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఆధ్వర్యంలో కొనసాగగా, ఉపాధ్యాయులు నసీరుద్దీన్, కరుణాకర్, నాయుడు, శివశంకర్, శ్రవణ్ కుమార్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు ఎప్పుడు ఇస్తారో..

- కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు

నవతెలంగాణ-మెదక్ : ఎలాంటి ఆభరణాలు లేకుండా తెలంగాణ తల్లి రూపాన్ని చెయ్యి గుర్తు వచ్చే విధంగా ఉద్యమ వీరుల తల్లుల త్యాగాలను అవమానించే విధంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపం ఏర్పాటు చేయడం దురదృష్టకరమని బీఆర్ఎస్ మెదక్ పట్టణ కన్వీనర్ , కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక మంది తల్లుల త్యాగాల ప్రతిమనే తెలంగాణ తల్లి అని, మనం నిత్యం కొలిచే శక్తి మాతలకు ప్రతిబింబంగా ఉండే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి ఏర్పాటు చేయడం సరైనది కాదన్నారు. తెలంగాణ తల్లి రూపం మార్చేయడంపై ఉన్న శ్రద్ధను తెలంగాణ తల్లులకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ప్రతి మహిళకు రూ.2500 లు, వృద్ధులకు రూ.4000లు పెన్షన్, మహిళా విద్యారినీలకు ఎలక్ట్రిక్ స్కూటీ, కళ్యాణ లక్ష్మిలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ మెదక్ పట్టణ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-మెదక్ టౌన్

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు కె. నర్సమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సమ్మ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి అధికారులను సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు కె. నర్సమ్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదన్నారు. పంచాయతీ కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పారిశుద్ధ్య పనులలోనే ఉంటారన్నారు. వారికి వేరే అవకాశాలు కూడా ఏమీ లేవన్నారు. నాలుగు నెలలుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడంతో



గ్రామపంచాయతీ కార్మికుల సిబ్బంది ఆందోళన చెందుతున్నారన్నారు. కుటుంబ పోషణకు, తమ పిల్లల చదువుల కోసం అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు మొత్తం బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారన్నారు. ఆస్తిపాస్తులు, ఏమి లేని వారు పారిశుధ్య పనులు చేస్తూ జీవిస్తున్నారన్నారు. అయినా ప్రభుత్వం వారికి నెలనెలా వేతనాలు చెల్లించక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లిస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో మాత్రం మొండి వైఖరి వహిస్తుందన్నారు. నెలల తరబడి వేతనాలు చెల్లించకపోతే పనులు నిలిపివేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి సమయపాలన పాటించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

నవతెలంగాణ-మెదక్

ప్రజావాణికి అధికారులు సమయపాలన పాటించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని జిల్లా అదన కలెక్టర్ నగేష్ తెలిపారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో సంబంధిత డీఆర్ఓ భుజంగరావు, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్డీఓ శ్రీనివా సరావు సంబంధిత ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ సమస్యలపై ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుంచి 53 దరఖాస్తులు స్వీకరించా మని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి నిర్వహిస్తున్నా మని తెలిపారు. అధికారులందరూ ప్రజావాణి రోజున 10-15 నిమిషాలకల్లా హాజరై అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకం చేయాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు-06, ధరణి-23, పింఛన్లు-02, ఇతర సమస్యలు-22 మొత్తం 53 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

పాపన్నపేటలో నేటి నుంచి సీఎం కప్ పోటీలు

నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 10 నుండి 12 వరకు మండల స్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విష్ణువర్ధన్ వెల్లడించారు. ఈ పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, ఫుట్బాల్, కోకో, యోగాతో పాటు వివిధ అథ్లెటిక్స్ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మొదటిరోజు వాలీబాల్, 11న కబడ్డీ, 12న ఖోఖో పోటీలను నిర్వహిస్తామన్నారు, మిగతా వివరాలకు పిడిలు, నరేష్ కుమార్, రమేష్ 6281350097, 9010735121 నెంబర్లలో సంప్రదించాలని ఎంపీడీఓ సూచించారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప 18వ మహాపడిపూజ

- పడిపూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-మనోహరాబాద్



అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలో భక్తి శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కలాకల్ గ్రామానికి చెందిన పురం గిరిధర్ స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప 18 మెట్ల దేవాలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. పడిపూజ కార్యక్రమానికి మనోహరాబాద్ మండలంతో పాటు తూప్రాన్, శివంపేట ఇతర మండలాల నుంచి అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున హాజరై భజన కీర్తనలను చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా అయ్యప్ప పాటలతో భక్తి పరవశ్యంలో ఉండిపోయారు. పడిపూజ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిట్యుల్ మైపాల్ రెడ్డిలతోపాటు వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

- దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ మెదక్

జిల్లాలో ఉన్న దివ్యాంగుల కొరకు ప్రతి నెల రెండవ మంగళవారం ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు దివ్యాంగుల కొరకు ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రత్యేక ప్రజావాణిపై అధికారులను సంప్రదించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి నెల రెండవ



మంగళవారం ప్రజావాణి ఏర్పాటు చేయాలని సంబంధిత గ్రామీణ అభివృద్ధి, జిల్లా స్త్రీ శిశు ,వయో వృద్ధుల సంక్షేమ శాఖల సమన్వ యంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజావాణి ఉంటుందని, అందుకు ఏర్పాట్లు చే యాలని సంబంధిత సంక్షేమ శాఖ అధికారిని ఆదేశిం చారు. దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణికి జిల్లా స్త్రీ శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ గ్రామీణ అభివృద్ధి ఎల్డిఎం, ఆర్టీసీ డిఎం, మెప్మా పిడి శాఖల అధికారులు హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష

నవతెలంగాణ-మెదక్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆధ్వర్యంలో డిసెంబర్ 15, 16 తేదీలలో నిర్వహిస్తున్న గ్రూప్- 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ జిల్లా పరిధిలో గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్- 2 పరీక్షను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులందరు సమన్వయంతో పని చేయాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు టీజీపీఎస్సీ నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈసారి జిల్లాలో 16 పరీక్షా



కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మెదక్‌లో 11 నర్సాపూర్ లో03, తూప్రాన్‌లో 02 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. 5,855 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగ కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి బస్సులు ఆయా రూట్లలో ప్రత్యేకించి పరీక్ష రాసే అభ్యర్థుల కోసం ఆర్టీసీ బస్సులను సెంటర్‌కు చేరే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో యూనస్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్డీఓ పిడి శ్రీనివాసరావు, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-వెల్దుర్తి

అభివృద్ధి చెందిన సమాజంలో ప్రతి విద్యార్థి పౌరునికి జీవశాస్త్ర విజ్ఞానం పట్ల పర్యావరణ, పరిరక్షణ, పట్ల చాలా అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ బయో సైన్స్ మండల అధ్యక్షులు ప్రమోదిని అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పప్రమోదిని మాట్లాడుతూ భవిష్యత్తులో తన ఆరోగ్యం జీవన విధానం, సుస్థిర అభివృద్ధి, సుస్థిర పర్యవరణ, స్పృహ శాస్త్రీయ ఆలోచన, శాస్త్రీ అవగాహన కలిగి ఉండాలని జీవశాస్త్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. టాలెంట్ టెస్ట్ నిర్వహణకు ముఖ్య అతిథులుగా ఎంఈఓ యాదగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య పర్యవేక్షణలో టాలెంట్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ రంగ పాఠశాలలో పాఠశాల స్థాయిలో ఇంగ్లీష్, తెలుగు మీడియం ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం వచ్చిన విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి చెందిన జగ్గా చరణ్ ప్రథమ స్థానం, హనుమాద్రి చంద్ర వర్ధన్ ద్వితీయ స్థానం,



తెలుగు మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మానెపల్లి చెందిన శ్రీజ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరు చెందిన దుర్గ ద్వితీయ స్థానం పొందడం జరిగిందన్నారు. మండల స్థాయి ప్రథమ ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు డిసెంబర్ 18వ తేదీన జిల్లాస్థాయి జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్ కు పంపడం జరుగుతుందన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకంగా ప్రోత్సా కాలు అందించడం జరిగింది అన్నారు. టిబిఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ కోశాధికారి శైలజ మండలంలోని వివిధ పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయులు రాధిక పద్మజ ఆరోగ్య మేరీ గాయత్రి పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజ మార్గం

- ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నిజాంపేట

రాజీ పడడమే రాజ మార్గమని స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నిజాంపేటలో మాట్లాడారు. గతంలో జరిగిన గొడవలతో కేసులలో ఉన్న వారు ఈ నెల 14 వరకు జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేసు పెట్టినవారు కేసులో ఉన్నవారు



ఇద్దరు రాజీపడితే ఇద్దరు విజయం సాధించినట్లేనన్నారు. కలిసి పోతే బంధం ఉంటుందని పెంచుకుంటే శత్రుత్వం పెరుగుతుందన్నారు. గతంలో జరిగిన పొరపాట్లతో కేసు లలో తిరుగుతున్న వారికి ఇది చక్కటి అవకాశమని ఎస్సై అన్నారు.

ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రమాదవశత్తు మురికి కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. హవేలీ ఘనాపూర్ ఎస్సై సత్యనారాయణ వివరాల ప్రకారం మండల పరిధిలోని జక్కన్నపేట్ గ్రామానికి చెందిన బుర్క నర్సింలు (47) మృతి చెందాడు. మృతుడు ఆదివారం రాత్రి మూత్ర విసర్జన బయటకు వచ్చి మురికి కాలువలో పడి ఉండడంతో ఉదయం తమ్ముడు నర్సింలు లేచి చూడగానే



కనిపించక పోవడంతో వెతకడంతో మురికి కాలువలు పడి ఉన్నాడని కుటుంబ సభ్యులకు తెలిపారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతనారాయణ తెలిపారు. శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మండల స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-చేగుంట

మండల స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ చేగుంట మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. తెలుగు మీడియంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు జడ్.పి.హెచ్.ఎస్ చేగుంట విద్యార్థులు వై. రేవతి, ఎం. సూర్య కళ, ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానం పి స్పందన జడ్.పి.హెచ్.ఎస్ చందాయిపేట్ , ద్వితీయ స్థానం, పి. ఇందు శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ చేగుంట పొందారని మండల బయోసైన్స్ ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజిరెడ్డి, రేఖ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రఘుపతి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విట్టల్ రెడ్డి, భవాని, మల్లారెడ్డి, మణిరాం, శేఖర్, వెంకటేష్, సురేందర్, శ్రీవాణి పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు బయోసైన్స్ పరీక్షలు



నవతెలంగాణ-మనోహరాబాద్

పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బయోసైన్స్‌పై సోమవారం పరీక్షలను నిర్వహించారు. తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో 10వ తరగతి చదువుతున్న అన్ని ప్రభుత్వ మోడల్, యుఆర్ఎస్, కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులకు మండల స్థాయి బయో సైన్స్ పరీక్ష నిర్వహించారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలకు పంపుతామని మనోహరాబాద్ ఎంఈఓ మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బయో సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగిం చుకోవాలన్నారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-నార్సింగి



చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని మాజీ సర్పంచులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా పెండింగ్ బిల్లులను చెల్లించడం లేదని వాపోయారు. గ్రామాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి పనులు చేశామని, అభివృద్ధి పనులు అప్పులు తెచ్చి మరీ చేశామన్నారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడం వల్ల తమపై చాలా భారం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు











నవతెలంగాణ-నిజాంపేట

కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ గుడి వద్ద మండల అధ్యక్షులు మారుతి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి తెలంగాణ ప్రజల చిరకాల కోరికను తీర్చిన సోనియాగాంధీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, లింగం గౌడ్, రామ్ రెడ్డి, అజయ్, ఎమ్మార్పీఎస్ శ్రీనివాస్, సొమ్మ బాబు, మధుసూదన్ రెడ్డి, మసూద్, బాజే రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లౌడియా రామచందర్ నాయక్, రమావత్ రాజు నాయక్, శ్రీనివాస్ నాయక్, వినోద్ నాయక్, బుచ్చిరెడ్డి, నర్సింలు, బాలరాజ్, భాస్కర్ గౌడ్, సామల మహేష్, రాజేందర్ గౌడ్, భూమా గౌడ్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు, తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పంచి పెట్టుకున్నారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారు మాట్లాడారు, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా ఎన్ని రాజకీయ ప్రకంపనాలు వచ్చినా అన్నిటిని తట్టుకొని తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యమకారుల దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు. సోనియమ్మ కృషితోనే ఆసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధన సుసాధ్యం అయిందన్నారు. సోనియా గాంధీ మీద అభిమానంతోనే ఆమె త్యాగాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వా రాష్ట్రాన్ని ఇచ్చారన్న గౌరవంతో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అధికారం కట్టబెట్టారన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఇందిరమ్మను గుర్తుచేసేలాగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి పట్టణ అధ్యక్షుడు మల్లేష్, శేఖర్ గౌడ్, ఎర్రోళ్ల మహేష్, ముక్తాబాయ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రం ప్రధాన కూడలి వద్ద కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, మెదక్ జిల్లా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, టీజేఎస్ జిల్లా నాయకుడు బాలరాజు, మైనారిటీ మండల అధ్యక్షుడు రఫీక్, పార్టీ మండల నాయకుడు, మాజీ టెలికాం బోర్డు సభ్యుడు అంచనూరి రాజేష్, ఏంఎస్ఎస్ఓ నాయకుడు చందూ యాదవ్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, ఫిషర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, నాయకులు దొంతి స్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం నియోజకవర్గ కేంద్ర మైన నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు . అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా చౌరస్తా వరకు చేరుకున్నారు. అనంతరం ప్రజల అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా,ఎన్ని రాజకీయ ప్రకంపనలు వచ్చినా అన్నింటినీ తట్టుకుని తెలంగాణ ప్రజలు,విద్యార్థులు, ఉద్యమకారుల దశాబ్దాల ఆకాంక్షలను నెరవేర్చిన తల్లి సోనియాగాంధీ అని కొనియాడారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఇందిరమ్మను గుర్తుచేసేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి,ప్రజా పాలన విజయోత్సవల నియోజకవర్గ ఇన్చార్జి ఆంజనేయులు, మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత,మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు %చీూఖక్మీ% నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మామిండ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లిగా సోనియాగాంధీ తెలంగాణ ప్రజల గుండెల్లో కలకాలం నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీంద్ర గుప్తా, శ్రీశైలం గౌడ్, కుమ్మరి రఘుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేత మహేందర్ రెడ్డి, నాగరాజుగౌడ్, ఉమర్, చిట్టిమిల, అనిల్, ఆర్.ఎం.పి అసోసియేషన్ మండల అధ్యక్షుడు డాక్టర్ అప్సర్, అజర్, సమీర్, కొక్కొండ శ్రీధర్ రెడ్డి,కొత్తపల్లి నర్సింగరావు,గుర్రం రాములు, యంజాల స్వామి,జింక మల్లేష్, దుర్గం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడిల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-మెదక్ టౌన్

అంగన్వాడిల పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి,కోశాధికారి బస్వరాజు, నర్సమ్మలు డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి, కోశాధికారి బస్వరాజు, నర్సమ్మ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు గత 3, 4 సంవత్సరాలుగా కేంద్ర యాప్ పోషణ్ ట్రాకర్, ఎస్ ఎస్ టీ యస్ లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్ ఎంట్రి చేస్తారన్నారు. గర్భిణీ, బాలింత, 6 నెలల నుండి 6 సంవత్సరాల వరకు ఉండే పిల్లల వివరాలు ఆన్ లైన్ ద్వారా ఎంట్రీ చేస్తారన్నారు. పోషణ్ ట్రాకర్ ద్వారా అన్ని రకాల సేవలు, అందరి బరువులు వివరాలు అదనంగా ఎంట్రీ చేస్తారని తెలిపారు.నెలకు రూ.500లు ఇస్తామని ప్రభుత్వమే చెప్పిందన్నారు. రెండున్నర సంవత్సరాలు గడుస్తు న్నా ఇప్పటికీ ఈవెంట్ బిల్లులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఈవెంట్ బిల్లులు, పోషణ్ ట్రాకర్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గొల్ల, కురుమల సమస్యలు పరిష్కారం కోసం వినతి



నవతెలంగాణ- సిద్ధిపేటకలెక్టరేట్

గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం(జీఎంపీఎస్) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గొల్ల, కురుమల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రెహమాన్‌కి వినతి పత్రాన్ని సోమవారం అందించారు. అనంతరం జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు రూ.2 లక్షల నగదు బదిలీతో గొర్రెల పంపిణీ చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్నా నేటికీ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయినటువంటి గొర్రెల కాపర్లకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియో, 50 ఏండ్లు నిండిన పెంపకం దారులకు రూ.5వేల పెన్షన్, ప్రభుత్వమే జీవాలకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని, 559, 1016 జీవోలను పటిష్టంగా అమలుపరిచి జీవాలకు మేత సౌకర్యం కల్పించాలని, లేనిపక్షంలో గొల్ల కురుమలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దాసరి బాలరాజు, బియ్యా సిద్ధులు, నంగి చంద్రమౌళి దాసరి మహేష్, భరత్ ,అభి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేక మల్లేశం



నవతెలంగాణ-మద్దూరు

ప్రజా ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేక మల్లేశం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రభుత్వం మండలానికి 108 వాహనాన్ని మంజూరు చేయడంతో ఆ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రానీ 108 వాహనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి మండలానికి 108 వాహనాన్ని మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, ప్రధాన కార్యదర్శి పూట్ల శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి శంకర్ గౌడ్ ,మండల మహిళా అధ్యక్షురాలు గుండెగోని లలిత మల్లేశం , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్య మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం క్రికెట్ ట్రోఫీకి ఆహ్వానం



నవతెలంగాణ-సిద్ధిపేటఅర్బన్

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీయడానికి నిర్వహిస్తున్న సీఎం క్రికెట్ ట్రోఫీకి రావాలని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని ట్రోఫీ నిర్వాహకుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం రాత్రి కలిసి ఆహ్వానించారు. క్రికెట్ పోటీలను అన్ని సౌకర్యాలతో నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు క్రీడా జట్లు పోటాపోటీగా ఆడుతున్నాయని, ఈ క్రీడా పోటీలకు రావాల్సిందిగా పీసీసీ చీఫ్‌ను ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు

ప్రతిభ ఉంటే ఏ రంగంలోనైనా రాణిస్తారు

- కేరళ స్కూల్ విద్యార్థులను అభినందించిన సీఐ



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

విద్యార్థుల్లో ప్రతిభ ఉంటే ఏ రంగంలోనైనా రాణిస్తారని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని కేరళ స్కూల్‌లో తెలంగాణ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ పోటీలో గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ డిసెంబర్ 8న కాకతీయ యూనివర్సిటీ, ఇన్డోర్, ఫస్ట్ గేట్ హనుమకొండ పోటీల్లో గెలుపొందిన ఆ స్కూల్ చెందిన 21 మంది విద్యార్థుల 9 గోల్డ్ మెడల్, 8 సిల్వర్ ,3 బ్రాంజ్ మెడల్స్‌ల, వాటి సర్టిఫికెట్స్‌ను ఆయన అందించారు. సీఐ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ ద్వారా పిల్లలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ లెవెల్స్ పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ అల్లె శిలెందర్, కరాటే మాస్టర్ బుక్య రమేష్ నాయక్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

- విద్యుత్ శాఖ డీఈ రామచంద్రయ్య



నవతెలంగాణ-సిద్ధిపేట

రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామ ని విద్యుత్ శాఖ డీఈ రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండల పరిధి విఠలాపూర్ 33/11 కె.వి సబ్‌స్టేషన్లో 5 ఎంవీఏ పవర్ ట్రాన్సార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఓవర్ లోడ్‌తో రైతులు ఇబ్బందిని గుర్తించి నేడు ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించటంతో ఇబ్బందులు తొలిగి పోయి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి శ్రీనివాసులు, రవీంద్ర, అశోక్ బాబు, ఏఈ ఎండి చాంద్ బాషా, రమేష్ రాజ్యన్, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడ బిడ్డ వివాహానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామం పేద కుటుంబానికి చెందిన రాళ్లబండి లక్ష్మీ-రమేష్ చారి కూతురు అఖిల వివాహానికి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ స్నేహ వారి సహకారంతో ఆ క్లబ్ సహాయ కార్యదర్శి మడికొండ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో రూ.5016ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముసిని శ్రీనివాస్ గౌడ్, కడవేరుగు గ్రామ పెద్దలు బుస్స శ్రీనివాస్, గర్నపల్లి వెంకట్, గర్నెపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

- హుస్నాబాద్‌లో 4542 దరఖాస్తులు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పట్టణంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని హుస్నాబాద్ పురపాలక సంఘం చైర్మెన్ ఆకుల రజిత అన్నారు. సోమవారం పట్టణంలో పురపాలక సంఘ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు కావాలని ప్రజా పాలనలో 4542 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. 26 మంది సర్వేయర్స్ ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పక్బంధిగా సర్వే జరిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ అనిత , కౌన్సిలర్స్ నళిని దేవి, బోజు రమాదేవి, స్వర్ణలత, భాగ్య రెడ్డి, లావణ్య, పద్మ, వేణు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ-నంగునూరు

నేటి నుంచి ఈ నెల 12 వరకు మండల స్థాయి సీఎం కప్ క్రీడలు నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.లక్ష్మప్ప తెలిపారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ తదితర ఆటలు జరుగుతాయని చెప్పారు.ఆసక్తి గలవారు వివిధ గ్రామ పంచాయతీల నుంచి పాల్గొనేందుకు అర్హులని తెలిపారు.

సిద్దిపేట జిల్లాలోని 108 అంబులెన్స్‌లలో ఉద్యోగ అవకాశం

నవతెలంగాణ - సిద్ధిపేట

108 అంబులెన్స్‌లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ), పైలట్ (డ్రైవర్) ఉద్యోగాల నియమాకాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, కోఆర్డినేటర్ హరి రామ కృష్ణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ, అదే రోజు సైతం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఎంటికి అర్హతలు: బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ లైఫ్ సైన్స్, జీఎన్ఎం, ఎం ఎల్‌టీ, డీఎంఎల్టీ, బీఫార్మసీ విద్యా అర్హతలు, అదేవిధంగా పైలట్ ఉద్యోగాల కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులైఉండి, ట్రాన్స్పోర్ట్ లైసెన్స్ ఉండి, బ్యాడ్జి నెంబర్ కలిగి ఉండవలెనని, పై పోస్టులకు వయస్సు 20 నుంచి 35 ఏండ్లలోపు గల అభ్యర్థులు డిసెంబర్ 11న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సిద్దిపేట పట్టణంలోని బురుజు దగ్గర గల పాత ఎంసిహెచ్ హాస్పిటల్ నందు నిర్వహించబడే ఇంటర్వ్యూకి హాజర్ కాగలరని తెలిపారు. తదుపరి సమాచారం కోసము 9100799162, 9100799265 నెంబర్లను సంప్రదించాలన్నారు.

పెండ్లి కావట్లేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య



నవతెలంగాణ-నంగునూరు

పెండ్లి కావట్లేదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని సిద్దన్నపేట గ్రామంలో జరిగిందని రాజగోపాల్ పేట ఎస్సై ఎండీ.అసీఫ్ తెలిపారు. గ్రామానికి చెందిన సంగు భాస్కర్ (36) కారు డ్రైవింగ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. తనకు ఇంకా పెండ్లి కావట్లేదని మనస్థాపానికి గురై ఆదివారం రాత్రి తన ఇంట్లో ఉన్న ఎనగరకు నైలాన్ ప్లాస్టిక్ తాడుతో ఉరి వేసుకొని చనిపోయాడు. సోమవారం ఉదయం అతని తండ్రి సంగు ఆంజనేయులు చూసి పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు..



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని చీలాపూర్ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సోమవారం పాఠశాల ఆవరణంలో మాజీ సర్పంచులు ఎర్రవెల్లి మమత, రావుల మొండయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు శాలువ కప్పి వీడ్కోలు పలికారు.

రైతులను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు కృషి కల్ప

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

రైతులకు వ్యవసాయం ద్వారా ఆదాయ పెంపుదల, వ్యవస్థాపక, మార్కెట్ అనుసంధానాలలో సహాయం అందించి జిల్లాలో వ్యవసాయ ముఖచిత్రాన్ని మార్చి రైతులను వ్యాపార వేత్తలుగా మార్చేందుకు కృషికల్ప ఫౌండేషన్ కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి పేర్కొన్నారు. సోమవారం ఐడీఓసీలో వ్యవసాయ, ఉద్యాన శాఖ సంయుక్తంగా కృషి కల్ప, జిల్లా యంత్రాంగం సహకారంతో కలెక్టరేట్‌లో నిర్వహించిన "అగ్రిఎనర్జీ 2024" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 20కిపైన అగ్రిటెక్ స్టార్టప్‌ల ప్రదర్శన తిలకించారు. రైతులు, ఎఫ్‌పిఓ సీఈవోలు, డైరెక్టర్లు, విద్యార్థులతో సంభాశించారు. నూతన వ్యవసాయ, ఉద్యాన పరిష్కారాల ప్రత్యక్ష ప్రదర్శనలు, ప్యానెల్ చర్చలు, విజయ గాథలు, మార్కెట్ లింకేజీ మార్గదర్శనల పై చర్చించి రైతులకు ఎఫ్‌పీఓల ద్వారా మార్కెటింగ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పంట ను సరైన ధరకు అమ్ముకునేందుకు ఎఫ్పిఓ (ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్స్)ల ద్వారా కృషికల్ప ఫౌండేషన్ సహకరిస్తుందన్నారు. రైతులను వారి ఉత్పత్తులను అమ్ముకోవడంలో వ్యాపారవేత్తలుగా మార్చడానికి కృషికల్ప ఫౌండేషన్ ద్వారా కృషి జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అక్కన్నపేట మండలం లో ప్రహర్ష మరియు ప్రసిద్ధ ఎఫ్ పిఓ ల ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేయను న్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, రైతులు, వ్యవ సాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తాడూరి రవీందర్



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం వద్ద అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చెయ్యాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ బృందంతో కలిసి దమరుకం, త్రిశూలం నిర్మాణ పనులు పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ ఆ పనులు సకాలంలో పూర్తి చేసి దమరుకం భక్తులకు చూడడానికి అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ పనులను పర్యవేక్షిస్తున్న సంబంధిత ఏఈ , డీఈలు పనుల్లో జాప్యం జరుగుతున్న పట్టించుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. మల్లన్న కళ్యాణం సమీపిస్తున్న ఆలయ అధికారులు ఇప్పటివరకు ఎటువంటి ఏర్పాట్లు చేయలేదని మండిపడ్డారు. ప్రధానంగా మంచినీరు, వీధిలైట్లు వేయడంలో ఆలయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, జాతరకు వచ్చే భక్తులు అనేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే మల్లన్న కళ్యాణానికి ముందే తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడుగ కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, నీల బిక్షపతి, రాంరెడ్డి, సార్ల యాదయ్య, పాల్గొన్నారు.

నర్మెటలో బయో సైన్స్ ప్రతిభ పరీక్ష



నవతెలంగాణ-నంగునూరు

టీబీఎస్ఎఫ్ నంగునూరు మండల పక్షాన నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బయో సైన్స్ ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రతిభా పరీక్షలో పాఠశాల స్థాయిలో మొదటి, రెండు స్థానాల్లో నిలిచారు. మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభపరీక్ష ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ద్వితీయ స్థానంలో నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారు. తెలుగు మీడియం ప్రథమ స్థానంలో నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పరీక్షలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులను నంగునూరు మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి మెమెంటోస్, సర్టిఫికెట్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల టీబీఎస్ఎఫ్ అధ్యక్షులు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ శర్మ, మండలంలోని వివిధ పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని బయాలజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తిలో మండల స్థాయి బయాలజికల్ సైన్స్ టాలెంట్ టెస్టులను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఐదు పాఠశాలల్లో మొదటి ,రెండో స్థానం పొందిన విద్యార్థులకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు పీఆర్టీయూ మర్కుక్ మండల శాఖ సౌజన్యంతో శాలువా మెమెంటోలు సర్టిఫికెట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతి సైదా అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఏ. వెంకట్ రాములు పీఆర్టీయూ మండల అధ్యక్షులుతో కలసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సైన్స్ ఫోరం అధ్యక్షులు వంటేరు శ్రీనివాస్ రెడ్డి, పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కుమార్, రాష్ట్ర బాధ్యులు షాబుద్దీన్, గణేష్ , మండలంలోని అన్ని పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

ఉత్తమ ఫలితాల కోసం తల్లిదండ్రులతో సమావేశం



నవతెలంగాణ-గజ్వేల్

మార్చి నెల నుంచి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షల నేపథ్యంలో ఉత్తమ ఫలితాలను సాధించడం కోసం సోమవారం స్థానిక బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పరీక్షల కోసం విద్యార్థులను సమాయత్తం చేస్తున్నామని, అందుకు తల్లిదండ్రుల సహకారం చాలా అవసరమని, అప్పుడే ఉత్తమ ఫలితాలను సాధిస్తామని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నూతనంగా జువాలజీ లెక్చరర్ ఉద్యోగం సాధించిన బీసీ హాస్టల్ వార్డెన్ శ్రీ దేవిదాస్‌నీ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకట రమణ, జ్యోతి, అష్రఫ్, మల్లేశం, ఉపేంద్రం, నర్సింలు, లవకుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-చేర్యాల

వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకేచోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో సెటిల్ అయ్యారు. వారే చేర్యాల మండలం చుంచనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు. సోమవారం అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. దాదాపు 15 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు.

పాఠశాలను పరిశీలించిన డీఈవో



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన మర్కుక్ ఎంఈవో వెంకట రాములుతో కలసి పరిశీలించారు. పాఠశాల భవనము పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో విద్యార్థులను పక్కనే అంగన్‌వాడీ భవనంలో తరగతి గదులను నిర్వహిస్తున్నారు. నూతన పాఠశాల భవనం మంజూరు కోసం ఉన్నత ఆదికారులకు సిఫారసులు పంపిణీనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యరాణి, తదితరులున్నారు.

తడి,పొడి చెత్తపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ, 8వ వార్డ్‌ల్లో మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, స్థానిక వైస్ చైర్మెన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్‌తో కలిసి చెత్త సేకరణలో భాగంగా తడి, పొడి చెత్త హానికరమైన చెత్తపై అవగాహన కల్పించారు. ఆ చెత్త వల్ల కలిగి ప్రయోజనాలను గురించి ప్రజలకు వివరించారు. వారు మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి ప్రతిరోజు మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించి స్వచ్ఛ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌కే కృషి చేయాలన్నారు. అలాగే తడి చెత్త, పొడి చెత్త ,హానికరమైన చెత్తను వేరు చేసిన వాళ్లను శాలువాతో సన్మానిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్ శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షులు, వార్డ్ ప్రజలులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లు పేదలకు అందిస్తాం

ఇందిరమ్మ ఇండ్లను పేదలకు అందిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. సోమవారం సాధారణ మున్సిపల్ సమావేశం నిర్వహించి, కీలక అంశాలను చర్చకు తీసుకొచ్చారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం రూ. 5 లక్షలు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. వార్డు ఆఫీసర్ ఇచ్చినటువంటి వివరాల సర్వేలు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ జాకీర్, కమిషనర్ గోల్కొండ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



నవతెలంగాణ-మద్దూరు

సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర మాజీ సర్పంచ్ల ఫోరం పిలుపు మేరకు చలో అసెంబ్లీనీ అడ్డుకునేందుకు వెళ్తున్న సర్పంచ్లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు సర్పంచ్లకు పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఊట్ల రవీందర్ రెడ్డి, జీడి కంటి సుదర్శన్, సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, తదితరులున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామని, పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లింపులు చేయాలని మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులను చెల్లింపులు చేయాలని తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి మండలంలోని మాజీ సర్పంచులు జెల్లా ఐలయ్య, టేకు తిరుపతి, అన్నాడి సత్యనారాయణ రెడ్డి, సంజీవ రెడ్డి, పెంటమీదీ శ్రీనివాస్, రావుల మొండయ్య, ముక్కీస తిరుపతి రెడ్డి తరలివెళ్లకుండా సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషనుకు తరలించారు.

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఉదయాన్నే వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేశారు. మాజీ సర్పంచ్‌లు శ్రీమంతుల వెంకటేశం, బిక్షపతి నాయక్, ఏల రాజేంద్ర, పంగ కుమార్‌లను అదుపులోకి తీసుకుని సాయంత్రం వదిలి పెట్టారు.

నవతెలంగాణ-తొగుట

మూడేండ్లు గడుస్తున్న ఎలాంటి బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు కలతా చెందుతున్నారని మండల తాజా మాజీ సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు, చందాపూర్ సర్పంచ్ బొడ్డు నరసింహులు యాదవ్ అవేదన వ్యక్తం చేశారు. సోమవారం సర్పంచుల జేఏసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉండటంతో ముందస్తుగా మండలంలోని సర్పంచుల పోలీసులు అరెస్టు చేశారు. ఈ సదర్భంగా ఆయన మాటాడుతూ ఎంతో శాంతియుతంగా గతంలో కూడా సర్పంచులు నిరసన తెలియజేస్తే అక్రమంగా అరెస్టులు చేయడం చాలా బాధాకరం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్ పదవి కాలం ముగిసే సమయానికి 18 నెలల వరకు ఎలాంటి పెండింగ్ బిల్లులు ఇవ్వలేదు. అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 12 నెలలు గడుస్తున్న సర్పంచులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరి జ్యోతి మల్లారెడ్డి, మాధవ రెడ్డి గారి ప్రేమల చంద్రారెడ్డి, బిక్క నూరి రజిత శ్రీశైలం యాదవ్, మంగ రేణుక నర్సింలు, తదితరులు ఉన్నారు.

10న సీఎం కప్పు ఆటల పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట

ఈనెల 10న సీఎం కప్పు ట్రోఫీ - 2024న ఆటల పోటీలు పట్టణవాసులకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషన్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. సోమవారం తహసీల్దార్ సలీం, ఎంఈఓ రాజప్రభాకర్ , పీడీ సుజాత, రాజ్ మోహన్‌తో సమావేశంను కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణ స్థాయి (మున్సిపల్ పరిధిలో) క్రీడా పోటీలలో భాగంగా కబడ్డీ, కోకో, వాలీబాల్ పురుషులు, స్త్రీలకు ఓపెన్ కేటగిరీలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 10న స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల లోపు సుజాత(9440231033)ని సంప్రదించి ఆసక్తి గలవారు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కబడ్డీ క్రీడలను సీనియర్ విభాగంలో పురుషుల 85 కేజీల లోపు, మహిళల 75 కేజీల లోపు బరువు ఉండాలని, ఇందులో వయస్సు నిబంధన లేదన్నారు. ఖోఖో క్రీడలను సీనియర్ విభాగంలో అన్ని వయసుల వారు ఆడవచ్చని, వాలీబాల్ జూనియర్ విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 2007 జనవరి 1 తర్వాత జన్మించి ఉండాలన్నారు.

సిద్దిపేట, మెదక్‌లో ఏకసభ్య కమిటీ పర్యటించాలి



నవతెలంగాణ-సిద్ధిపేట : ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణ కోసం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ తూతూ మంత్రంగా అభిప్రాయాలు సేకరిస్తుందని, సిద్దిపేట, మెదక్ కూడా కమిటీ పర్యటించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు గుడిమల్ల సత్తయ్య, ర్యాకం శ్రీరాములు కోరారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై అభిప్రాయ సేకరణ కోసం ఉమ్మడి జిల్లాను కేంద్రంగా తీసుకొని సంగారెడ్డిలో మాత్రమే అభిప్రాయ సేకరణ చేయడం ద్వారా దూరం ఉండటంతో అందరూ తమ అభిప్రాయాలను చెప్పలేకపోయారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏక సభ్య కమిటీ సిద్దిపేటకు రావాలని, అందరి అభిప్రాయం తీసుకోవాలని ఏక సభ్య కమిటీ చైర్మెన్ షమీం అక్తర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మద్దెల నరసింహులు, అల్లిబిల్లి నర్సింగరావు, కొదాది శ్రీనివాస్, పోతుల మోహన్ , బండి రంగయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక వాహనాల తనిఖీ..

- వాహనదారునిపై కేసు నమోదు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై పోలీసులు సోమవారం ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాల నడపడం, వాహనాల ధృవపత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు, అధిక బరువు వెళ్తున్న వాహనాల యాజమానులకు జరిమాన విధించినట్టు ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలి పారు. మద్యం తాగి వాహనం నడి పిన వాహనదారునిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

పూర్వ విద్యార్థులతో 50 ఏండ్ల స్వర్ణోత్సవాల వేడుకలు



నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1974లో డిగ్రీ పూర్తి చేసి 50 ఏండ్ల పూర్తయినందున కళాశాలలో స్వర్ణోత్సవ సంబరాలు నిర్వహించే తల పెట్టామని స్వర్ణోత్సవ సంబరాల వేదిక కమిటీ సభ్యులు హరిశ్చంద్ర తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో కమిటీ సభ్యులు అమ్మన చంద్రారెడ్డి, మహిపాల్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడుతూ ఈనెల 20న సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఈ సంబరాలు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన జరుగుతాయన్నారు. 1974లో సిద్దిపేటలో డిగ్రీ పూర్తి చేసిన అన్ని బ్యాచ్ ల, గ్రూపుల విద్యార్థులు ఈ సంబరాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పూర్వ విద్యార్థులకు అధ్యాపకులకు ఈ సందర్భంగా సన్మానం చేస్తున్నామని చెప్పారు. రిజిస్ట్రేషన్ కోసం కమిటీ సభ్యులను నేరుగా కానీ, ఫోన్ ద్వారా 9618195145 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

శీతాకాలంలో నారుమడులపై ప్రత్యేక చొరవ అవసరం

-దొమ్మాట ఏఈఓ సంతోష్ కుమార్



నవతెలంగాణ- దౌల్తాబాద్

రైతులు యాసంగి కాలంలో వరి నాట్లకు సిద్ధమవుతున్నారని శీతాకాలంలో నారుమలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటే నారుమడలను సంరక్షించుకోవచ్చని దొమ్మాట ఏఈఓ సంతోష్ కుమార్ అన్నారు. యాజమాన్య పద్ధతులు పాటించాలి. రైతులు వరి నారుమడ్లు తయారు చేస్తున్నారు. వరి పంట సాగులో భాగంగా నారుమడి తయారు చేయు రైతులు ప్రస్తుతం శీతాకాలం దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా రాత్రి, ఉదయం సమయాలలో ఉష్ణోగ్రత తీవ్రత పూర్తిగా పడిపోతుంది. అందువల్ల నారుమడిలో నీరును మారుస్తూ నీటియాజమాన్యం పాటించాలి. దీంతో చలి నుంచి నారుమడిని కాపాడుకోవచ్చు. నారు ఆరోగ్యంగా పెరిగితేనే పంట దిగుబడి అధికంగా వస్తుంది. అందువల్ల నారుమడ్ల యాజమాన్య పద్దతులు పాటించాలి. అంతేకాకుండా నారుమడి తయారీ గురించి, విత్తనాల అవసరం గురించి, తీసుకోవలసిన తగు జాగ్రతలను సవివిరంగా వివరించారు.

తహసీల్దార్ కార్యలయంలో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-తొగుట

అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం చేసేందుకు స్థలం గుర్తించిన వివరాలు పరిశీలించమని అడిషనల్ కలక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. సోమవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఫామ్ 17, 18 వివరాలు తెలుసుకున్నారు. మండలంలో అంగన్వాడి కేంద్రాలు నిర్మించేందుకు ఆయా గ్రామాలలో ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన విధానం తహసిల్దార్ శ్రీకాంత్ అడిగి తెలుసుకున్నారు. ఉన్నటువంటి భవనాలు శిథిలావస్థలో ఉన్న వాటిని తొలగించి నూతన భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ అశోక్ రాజు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మేడం మాకు న్యాయం చేయండి

-ఆర్డీవోకు అప్లికేషన్లు ఇస్తున్న ముంపు బాధితులు

నవతెలంగాణ-గజ్వేల్



కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులకు తగు న్యాయం చేస్తామని గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ అన్నారు. కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులైన మామిడియాల గ్రామస్తులు ఆర్డీవో చంద్రకళను కలిసి వారి బాధను చెప్పుకొన్నారు. ఏడేండ్ల నుంచి మాకు న్యాయంగా రావాల్సిన పరిహారం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించాలని ఆర్డీవోను కోరారు. సర్వం కోల్పోయిన మాకు న్యాయం చేయడం ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఆర్డీఓను ప్రశ్నించారు. ఆర్డీవో మాట్లాడుతూ మీరు ఇచ్చిన లిస్టును వెరిఫై చేయించి త్వరగా పరిహారం అందేటట్లు చూస్తామన్నారు. ఇంతకాలం లేట్ అయిందని బాధపడొద్దని అధైర్యపడుద్దన్నారు.

హక్కుల కోసం ప్రశ్నిస్తే ఆశాలపై దాడినా..?

నవతెలంగాణ-సిద్ధిపేట

కనీస వేతనం ఇవ్వాలని డీఎంహెచ్ఎస్ కార్యాలముందు ధర్నా నిర్వహించిన ఆశా కార్యకర్తలపైన పోలీసులు మహిళలని చూడకుండా దాడులు చేయడం ఎంతవరకు న్యాయమని ఆశ వర్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రెడ్డమైన బాలమణి ప్రశ్నించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామాల్లో గర్భిణీ స్త్రీ నుంచి మొదలుకొని టీబీ, బోదకాళ్ల వ్యాధుల వారికి సేవలందిస్తారని, కానీ కనీస వేతనం లేదని అన్నారు. ప్రశ్నించే వాళ్ళపైన దాడులు చేయడం సరికాదన్నారు. కనీస వేతనం అమలు అయ్యేంత వరకు భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేస్తామన్నారు.

ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

నవతెలంగాణ-మర్కుక్



ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి యూటీఎఫ్ గజ్వేల్ మండలా ధ్యక్షులు టి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండ లంలోని చేబర్తి గ్రామానికి చెందిన జిల్లా సహకార శాఖ కార్యాలయంలో సభార్డినేటర్‌గా పనిచేస్తున్న గుర్రాల కిష్టయ్య విదులు నిర్వహిస్తు పదవీ విరమణ అభినందన సన్మాన సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాయకులు కాసీం,మర్కంటి కనకయ్య నహీం శరీఫ్, తదితరులున్నారు.

రెండు వాహనాలు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మిరుదొడ్డి

ఎదురు ఎదురుగా వస్తున్న బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండ˘లం లింగుపల్లి గ్రామం వద్ద చోటుచేసుకుంది. వాహనాలు ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న ఎస్ఐ పరశురాం వెంటనే తన వాహనంలో ఆసుపత్రికి గాయపడినవారిలో ఒక్కరిని తరలించారు. అనంతరం మరోక్కరిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. అతివేగం వల్లే రోడ్డు ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. గాయపడినవారి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీస్ వాహనంలో తీవ్రంగా గాయపడినవారిని తరలించి మానవత్వం చాటుకున్న ఎస్ఐ పరశురాంపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

బీజేపీ బూత్ అధ్యక్షులుగా వెంకటేష్

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని గౌరవెల్లి గ్రామ బీజేపీ 47వ బూత్ అధ్యక్షుడిగా సోమవారం కోలకాని వెంకటేష్, పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో బీజేపీ అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా నన్నారు. రాబోవు రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే బీజేపీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీగా సాయినాథ్ గౌడ్

నవతెలంగాణ-సిద్ధిపేట



యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీగా సిద్దిపేట పట్టణానికి చెందిన కంచర్ల సాయినాథ్ గౌడ్ నియామకమయ్యారు. ఆయనతో పాటు సిద్దిపేట అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్‌గా మదూరి విజయ మోహన్ నియామకమయ్యారు. సోమవారం వారికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సాయినాథ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను యూత్ కాంగ్రెస్ తరఫున ప్రజల్లోకి తీసుకవేళ్లామన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ బలమురి వెంకట్, జిల్లా పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, నాయకులు తాడూరి శ్రీనివాస్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, గూడూరి శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, వంగరి నాగరాజు, అత్తు ఇమామ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆశా కార్యకర్తలపై పోలీసుల దాడి బాధాకరం

- సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో శాంతియుతంగా ధర్నాచేస్తున్న ఆశ కార్యకర్తలపై పోలీసులు ప్రవర్తించిన తీరు రాష్ట్ర మహిళలందరిని బాధకు గురి చేసిందని సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు అన్నారు. సోమవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ , సిద్దిపేట రూరల్ ఎంపీపీ శ్రీదేవి చందర్ రావు, పట్టణ కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆశ వర్కర్ల వేతనాలు వెంటనే పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఆశా వర్కర్లు రోడ్డు ఎక్కితే పోలీసులతో కొట్టించడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు వంగ రేణుక, కొండం కవిత, వరాల కవిత, దాసరి భాగ్యలక్ష్మి, బింగి బాల్ లక్ష్మీ, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర అస్తిత్వం, ప్రజల ఆకాంక్ష గురించి సోయిలేని సీఎం

నవతెలంగాణ-మర్కుక్



తెలంగాణ అస్తిత్వం, ప్రజల ఆకాంక్షల గురించి ఏమాత్రం సోయిలేని సీఎం రేవంత్‌రెడ్డి కేవలం రాజకీయ స్వార్థంతో, మాజీ సీఎం కేసీఆర్ మీద కక్షతో పిచ్చిపనులకు పూనుకొంటున్నారని జగదేవపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లిలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లి మార్పు శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. 'తెలంగాణ తల్లి భావన కేసీఆర్‌ది కాదని , యావత్ తెలంగాణ సమాజానిది. 70 ఏండ్ల కిందనే, దాశరథి, రావెళ్ల వెంకటరామారావు వంటి తెలంగాణ కవులు, తెలంగాణ తల్లి గురించి కీర్తించారని గుర్తు చేశారు. ఈ సంగతి కాంగ్రెస్ ప్రభుత్వానికి, దాన్ని నడుపుతున్న సీఎంకి తెల్వదన్నారు. కేసీఆర్ పెట్టిండని కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని మూర్ఖత్వంతో వ్యవహరిస్తున్నారు' అని మండిపడ్డారు. నిజాం పాలన మీద తిరుగబడ్డ నాటి తెలంగాణ కవి దాశరథి 'నా తెలంగాణ తల్లి కంజాతవల్లి' అని కీర్తించారు. 'నా తల్లి తెలంగాణ రా.. వెలలేని నందనో ద్యానమ్మురా' అంటూ రావెళ్ల వెంకటరామారావు వంటి గొప్ప కవులు తెలంగాణ తల్లి భావనను ముందుకు తెచ్చారని తెలిపారు. ప్రజా సమస్యలను కలిగి వదిలి పేర్లు, విగ్రహాల మార్పులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఈటమైన కనకయ్య, బాలరాజు, సత్తయ్య, యాదగిరి, మంకెయ్య, తదితరులున్నారు,

మహిళా సంఘాలకు ఉత్సాహం.. కొత్త గ్రూపులకు ఆహ్వానం

నవతెలంగాణ-అక్కన్నపేట



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న సందర్భంగా గ్రామ గ్రామాన సంబరాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పాలనలో మహిళా సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తోందని డీపీఎం విద్యాసాగర్ అన్నారు. సోమవారం మండలంలోని చౌటపల్లి గ్రామంలో కొత్త మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేశామని తెలిపారు. సంబరాల్లో భాగంగా మొత్తం మండలంలో పది కొత్త గ్రూపులు ఏర్పడ్డాయని, మొత్తం 166 మందిని చేర్పించుకున్నామని అన్నారు. దీని ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు శ్రీలత, తిరుపతి, శివ, రాజు, వివో కౌసల్య, మంజుల, సుమలత, పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రానీయకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని వంటేరు ప్రతాపరెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ టీ-షర్ట్లపై ఆదానీ, మోదీ ఫోటోలు వేసుకొని పార్లమెంట్ లోపలికి వెళ్తే తప్పులేదు కానీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, అదానీతో చేసుకుంటున్న చీకటి ఒప్పందాలపై నిలదీయాలని షర్టులపై రేవంత్ రెడ్డి, అదానీ బొమ్మలతో వెళ్తే తప్పేముందని ఆయన రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ ఎన్సీ రాజమౌళి గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాస శ్రీనివాస్ గజ్వేల్ వైస్ చైర్మెన్ జాకీయుద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ ఉడెం, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ఖాజా విరాసత్ అలీ, ఆకుల దేవేందర్, గుంటుకు రాజు, ఉమర్ అహ్మద్ పాల రమేష్ గౌడ్ తదితరులున్నారు

సిరసనగండ్ల గ్రామంలో పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-కొండపాక



మండలంలోని సిరిసినగండ్ల గ్రామంలో సోమవారం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ చికిత్సలు చేసి మందులు ఇచ్చి, కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన దూడలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, గోపాలమిత్ర సూపర్వైజర్ సత్తార్, గోపాల మిత్ర నర్సింలు , విజయ డెయిరీ గ్రామ చైర్మెన్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ముప్పేనని తెలిసి..అనుమతులిచ్చింది

- బీఆర్ఎస్ నాయకుల వాఖ్యలపై రత్నాకర్ రెడ్డి మండిపాటు



నవతెలంగాణ-బెజ్జంకి

పదేళ్ల పరిపాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేసి..ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అడ్డగోలుగా దోపిడీ చేసిందని.. భవిష్యత్తుల్లో ప్రజలకు ముప్పేనని తెలిసి మండలంలో ఇథానాల్ పరిశ్రమల నిర్మాణాలకు అనుమతులిచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ నాయకులేనని కాంగ్రెస్ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోనియా జన్మదిన వేడుకల్లో ఆయన మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం,మంత్రి, ఎమ్మెల్యేపై బీఆర్ఎస్ నాయకులు అర్థరహితమైన వాఖ్యలు చేస్తున్నారంటూ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాలనే తపన, సంకల్పం బీఆర్ఎస్ నాయకులకుంటే ఇథానాల్ పరిశ్రమల నిర్మాణాలు, రైతు రుణమాఫీ,ఆరు గ్యారంటీలపైన చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. నియంత పాలనలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా ప్రజలిచ్చిన హోదాకు తగినట్టు నడుచుకోవాలని హెచ్చరించారు. మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి

నవతెలంగాణ- రాయపోల్



ప్రజాపాలనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర ప్రజలు ఆమెకు రుణపడి ఉండాలన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షేమంలో నెట్టివేసి ఆర్థిక దోపిడికి పాల్పడితే ప్రజాపాలనతో సీఎం రేవంత్ రెడ్డి ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల్లో ఒక్కొక్కటి అమలు చేయడం జరుగుతుం దన్నారు. గత పది ఏళ్లలో దుబ్బాక నియోజకవర్గం నిధులన్నీ సిద్దిపేటకు తీసుకెళ్తే కొత్త ప్రభాకర్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ని మరింత బలోపేతం చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో అధిక స్థానాలు గెలిపించుకుం టామన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య రాయపోల్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్,పడాల రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పట్నం యాదగిరి, బండారు లాలు, పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో సోనియా గాంధీ కీలకపాత్ర

- పీసీసీ అధికార ప్రతినిధి బండారు



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర సాధనలో సోనియా గాంధీ కీలకపాత్ర పోషించారు కాబట్టే తెలంగాణ రాష్ట్రం సాధన జరిగిందని పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు. సోమవారం ఆమె జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లను, అన్నదానం, రక్తదాన కేంద్రాలను ఏర్పాటు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు నిర్వహించారు. తదనంతరం గజ్వేల్ పట్టణంలోని మానసిక వికలాంగుల హాస్టల్‌లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులు అమరులవుతున్నారని గ్రహించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం వాటిల్లుతుందని, పార్టీ మను గడ కొల్పుతుంది అని తెలిసనప్పటికి రాష్ట్రం ఇచ్చిన మహనేత అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముఖ ద్వారం ఎదురుగా సీఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీనర్గాలకు, సబ్బండ వర్గాలకు , తెలంగాణ సంస్కృతికి దార హానికమైన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్క రణ జరగడం చాల సంతోషకరమన్నారు. ఆ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని కూడా ప్రతిపక్షాలు రాజకీయం చేస్తు న్నారని, ఇలాంటి కల్లబొల్లి మాటలతో ,ముసలి కన్నీరు కారుస్తున్న ప్రతిపక్షాలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, గోపాల్‌రావు, గజ్వేల్ మండల అధ్యక్షులు మద్దూరి మల్లారెడ్డి , పీసీసీ రాష్ట్ర మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్ , ములుగు మండల అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్త, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, పాల్గొన్నారు.

మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు: మిర్యాలగూడ గారి సమక్షంలో
నల్లగొండ జిల్లా
O.S. No: 91 OF 2017

మధ్య:
జమలపురి చంద్ర ప్రకాష్ .....వాది
మరియు
గుర్రం నర్సిరెడ్డి మరియు వగైరా .....ప్రతివాదులు
టూ,
10. పంతుల రాకేష్ తండ్రి: లేట్ పెంటోజీ, వయస్సు: 38 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం,
11. పంతుల కిరణ్, తండ్రి: లేట్ పెంటోజీ, వయస్సు: 42 సం॥లు, నివాసము: నిడమనూరు, నల్గొండ జిల్లా
12. పి.శ్యామ్ తండ్రి: లేట్ పెంటోజీ, వయస్సు: 36 సం॥లు, నివాసము: నిడమనూరు, నల్గొండ జిల్లా.
13. S.శిరీష @ మీరా, భర్త నర్సింగ్ రావు, వయస్సు: 44 సం॥లు, వృతి: RMP (డాక్టర్) జాలిగం గ్రామం, గజ్వేల్ మండలం, సిద్ధిపేట-502278
14. J.ఝాన్సీ బాయి, భర్త బాలాజీ, వయస్సు: 40 సం॥లు, నివాసము: రాజవరం కాలనీ, మియాపూర్, హైదరాబాద్-5000 49, సెల్: 9618326352

మీపై సదరు జమలపురి చంద్ర ప్రకాష్ గారు డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ మరియు శాశ్వత నిషేధ ఉత్తర్వు ప్రకటన కోసం సదరు దావాను గుర్రం నర్సిరెడ్డి గారి మీద మరియు మీ అందరి మీద దావా వేసినారు. మీ తండ్రి పంతుల పెంటోజీ మరియు పంతుల కళావతి మీ తల్లి గారు మరణించినందున వారసులుగా మిమ్ములను సదరు దావాలో చేర్చమని పిటీషన్ దాఖలు చేయటం జరిగనది. సదరు కేసులో మీకు నోటీసులు కోర్టు ద్వారా, రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా పంపినసూ, అవి తామీలు కాక వాపసు వచ్చుచున్నవి. సదరు కేసు వాయిదా తేది: 10-12-2024 న కలదు. సదరు వాయిదా నాడు ఉదయము గం॥ 10:30 ని॥లకు లగాయతు సదరు కోర్టులో మీరు స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై జవాబు దాఖలు చేసుకొనవలయును. లేనిచో మీ పరోక్షములో కేసు విచారించబడును.

//కోర్టు వారి అనుమతితో//

తేది: 09-12-2024
స్థలం: మిర్యాలగూడ

ఇట్లు
1.గౌరు వెంకటేశ్వర్లు,
2.I.మంజునాథ్
3.వీర్ల వినోద్
4.గౌరు బాను తేజ
అడ్వకేట్స్, ఇంటి నెం: 26-85, మెయిన్ బజార్, మిర్యాలగూడ,
సెల్: 9440421303, 8008688118, 8688728668, 9441321365

తెలంగాణ రాష్ట్ర ఘనత..సోనియా గాంధీదే..

- పలు మండలాల్లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



బెజ్జంకి



మర్కుక్



చేర్యాల



కొండపాక



నంగునూరు



హుస్నాబాద్‌రూరల్



సిద్దిపేట



ములుగు



మద్దూరు



తొగుట



గజ్వేల్

నవతెలంగాణ-బెజ్జంకి

4 కోట్ల ప్రజల తెలంగాణ రాష్ట్ర అకాంక్షను నెరవేర్చిన ఘనత జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీదేనని మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద ఆయన అధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పోచయ్య, ఏఎంసీ డైరెక్టర్లు మచ్చు కుమార్, బండిపెల్లి రాజు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడు శానగొండ శరత్, యువజన మండలాధ్యక్షుడ సందీప్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, పాల్గొన్నారు.

మర్కుక్: తెలంగాణ ప్రదాత తల్లి ,కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు సాయిరెడ్డి, జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పత్తి నర్సింలు యాదవ్, వనం అంజనేయులు, శ్యాంప్రసాద్ గౌడ్, తదితరులున్నారు.

చేర్యాల: సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలను చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, డైరెక్టర్లు, మహిళా, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండపాక : కాంగ్రెస్ అగ్ర నాయకురాలు దివంగత ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ అధ్యక్షులు వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, వాసరి లింగారావుల ఆధ్వర్యంలో కొండపాక, కుకునూరు పల్లి మండలాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. తెలంగాణ ఇచ్చిన దేవతగా అభివర్ణించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనసూయ కనకరాములు, కొండపాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేష్, పీఏసీఎస్ డైరెక్టర్ బి.సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు : కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సాధుల పవన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన ప్రధాత సోనియాగాంధీ అంటూ, జై కాంగ్రెస్ జై సోనియమ్మ అని నినాదాలు చేశారు. ఇమ్రాన్ మాట్లాడుతూ సోనియమ్మ తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిందని కొని యాడారు. బోజు రాములు, తోట హరీశ్, సిద్రం సోమయ్య, బడే అశోక్, బడె నవీన్, పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్ : హుస్నాబాద్ మండలంలోని వంగ రామయ్య పల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

సిద్దిపేట : పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ కేకును కట్ చేసి సోనియా గాంధీ పుట్టిన రోజు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మి, అత్తు, యాదగిరి, ఖలీముద్దీన్, అంజయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు. గాడి పల్లి రఘువర్ధన్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ కో కన్వీనర్ నాయినినరసింహారెడ్డి, సిద్దిపేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొలను నరేష్, ఎన్ఎస్‌యు ఐ జిల్లా నాయకులు సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వాసరి మల్లేష్, నాయకులు పాల్గొన్నారు. **న్యాయవాదుల ఆధ్వర్యంలో..**సోమవారంను రాష్ట్ర ప్రభు త్వం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా చేసుకోవడానికి ప్రకటించిన సందర్భంగా సిద్దిపేట జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అభిమానులు, న్యాయవాదులు కోర్టు ప్రాంగణంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. న్యాయవా దులుపా ల్గొన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన బొల్లుమల్లేయ కుటుంబనికి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా బియ్యం పంపిణీ చేసినట్లు బీసీసెల్ జిల్లా కార్యదర్శి సీతబాలు తెలిపారు.

మద్దూరు: మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేక మల్లేశం, ఆధ్వర్యంలో సోనియా గాంధీ, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి వూట్ల శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి బూరుగు శంకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు గుండెగోని లలిత మల్లేశం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్య మహేష్, తదితరులు పాల్గొన్నారు.

తొగుట: ఆరు దశాబ్దాల స్వరాష్ట్ర కలను సహకారం చేసిన తల్లి సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్కం స్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఆయన, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కాట్ చేసి టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంట రవీందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిక్కుడు యుప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్: నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా 6 వార్డులో నక్క రాములు గౌడ్ గజ్వేల్ టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిమెంట్ బెంచీలు డొనేషన్‌గా ఇచ్చినారు. కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మా ర్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ రేగొండ మతిన్ కోషన్స్ సభ్యులు గంగిశెట్టి రాజు, వైద్ ఖాన్, కృష్ణ జోగిని లక్ష్మణ్, పాల్గొన్నారు.

ములుగు : తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా చేసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు తమ్మాలి శ్రీనివాస్, గ్రామాకమిటి అధ్యక్షులు కొండు నర్సిములు ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చింతకింది రాజ్, ములుగు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సుతారి మహంకాళి, తదితరులు పాల్గొన్నారు.